ఆహిరి - ఆది

కరేణ కిం మాం - గృహీతుంతే
హరే ఫణిశ - య్యా సంభోగ

జలేతవ సం - చరణ మిహోధః
స్థలే భవనం - తవ సతతం
బలేరూప - ప్రకటనమతులా
చలేస్థానం - చలచలరమణా

పదే భువన - ప్రామాణ్యం తవ
హ్రదే ప్రచురవి - హరణమదం
ముదే మునీనాం - మోహనం తనుం
మదే తవనర్మచ - మాం విస్సృజ

స్మరేవిజయ - స్తవ విమలతురగ
ఖురే రతి సం - కులరచనా
పురే తవ వి - స్ఫురణం వేంకట
గిరేః పతేతే - ఖేలా ఘటిత

ఇది మరొక దశావతార సంకీర్తన. నాయిక శ్రీహరితో అంటున్నది - ఓ శేషతల్ప శయన సుఖీ ! హరీ! నీవు నా పాణిగ్రహణం ఆచరించడం దేనికి ? నా చెయ్యి పట్టుకోవడం ఎందుకు ?

నీవు నీట్లో తిరుగాడుతావు. (మత్స్యానివి) నీటి క్రిందే ఇల్లుకట్టుకొని ఉంటా వెప్పడూ (కూర్మానివి గదా) బలవత్తరమైన రూప ప్రకటన నీది. మొరటు వాడివీ వరాహానివీ గదా (నీ బలంముందు నేను నలిగిపోతానేమో). పెద్ద స్తంభంలో దాక్కుంటావు. (నృహరివి) పోవయ్యా మగడా నా చేయెందుకు పట్టుకుంటున్నావు ?

నీ పాదం ప్రపంచమంతా కొలవగల పెద్ద కొలబద్ద. (వామనావతారం) సరస్సులో విహరించే పరశురాముడవు. మునులకు మోదంకల్గించే మోహనతనుదారివి శ్రీరాముడవు నీవు. నీ రహస్యమంతా నీ మద్య ప్రీతిలో ఉన్నది. (బలరాముడని ధ్వని).

మన్మధ సామ్రాజ్య చక్రవర్తివి, శ్రీకృష్ణుడవు. నీ గొప్ప అశ్వపు గిట్టలలో శ్రీకృష్ణావతార పు శృంగార ప్రావీణ్యం నెలకొల్పిన కల్కివి. తిరుమలపై నీ పైడి దేవాలయంలో వెలుగొందు తున్నావు. శ్రీవేంకటపతీ ! ఇవి అన్నీ నీ లీలావిలాసాలు - నా చెయ్యెందుకు పట్టుకుంటు న్నావు ?అంటూ ఆ శృంగార నాయిక - అలమేల్మంగ - స్వామిని చెయిబట్టనీక ఆ స్వామి ఎదపైన స్థిరనివాసమేర్పరచుకొన్నది.